ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 123 గురువారం 26-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు

గోదావరి పుష్కరాల పనులు నాణ్యతతో, పారదర్శకంగా త్వరగా పూర్తి చేయాలి : మంత్రి





సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంబంధిత అధికారులతో కలిసి బుధవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులతో పనుల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న అభివృద్ధి పనులను ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించాలని, చీఫ్ ఇంజినీర్, సీఈ స్థాయి అధికారులకు కూడా స్పష్టమైన సూచనలు చేసినట్లు తెలిపారు.

మంథనిలో ఐటీఐకి సంబంధించి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కొంతమంది ఎప్పుడూ విమర్శలు చేస్తూనే ఉంటారని, అలాంటి విమర్శలను పట్టించుకోకుండా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

గోదావరి పుష్కరాలు ఎంతో పవిత్రమైన కార్యక్రమమని, దీనికి సంబంధించిన పనుల్లో ఎక్కడా అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మాజీ ఉపసర్పంచ్ బొబ్బిలి శ్రీధర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సెగం రాజేశం, కాచే శశిభూషణ్, ఉప్పట్ల శ్రీను, మూల పురుషోత్తం రెడ్డి, గౌతమేశ్వర స్వామి చైర్మన్ గుండా రాజు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై దృష్టి పెట్టని మంత్రి వివేక్

రోడ్డు, రవాణా సౌకర్యం, లేక ఇబ్బందిపడుతున్న ప్రజలు..







తిరుపతి- ప్రత్యక్ష సాక్షి --మంచిర్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం లోని పంకిడి సోమవారం, గ్రామం వరకు రవాణా రోడ్డు లేదు దాని వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది కావున ప్రభుత్వం పాలకులు స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు గడ్డం వివేకల స్వామి తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు కొన్ని సంవత్సరాలుగా దశాబ్దాల కాలం నుండి ఏదైతే రోడ్డు సౌకర్యం లేదు దానిపైన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు స్థానిక ప్రజాప్రతినిధులు పై దృష్టి పెట్టడం లేదన్నారు పూర్తి నిర్లక్ష్య వైఖరి ధోరణి తోనే రోడ్డు నిర్మాణం లేదన్నారు సౌకర్యం లేక ఎమర్జెన్సీ ఆసుపత్రికి వెళ్లాలంటే కనీసం రహదారి లేక నానా ఇబ్బందులు పడుతున్నారు, ఇది పాలకుల వైఫల్యం వల్లనే నేటి వరకు అభివృద్ధి కాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కాబట్టి ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్క పేదవాడి ఇంటికి చేరాలని ప్రజలు కోరుతున్నారు, నెన్నెల, మండలంలోని దమ్మిరెడ్డి పేట, గ్రామం నుండి మొదలుకొని కోటపల్లి, మండలం పంకిడి సోమవారం, గ్రామం వరకు రోడ్డును నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు, రోడ్డు, ప్రయాణ సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు, దశాబ్దాల కాలం నుండి సౌకర్యం లేక కనీసం మెటల్ రోడ్డు కూడా లేక ఆవేదన వ్యక్తం చేశారు, పాలక ప్రభుత్వాలు ప్రజల పక్షాన ఉంటామని ప్రతి గ్రామానికి, ప్రతి పల్లెకు, బస్సు ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తామని ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తామని ప్రతి విషయంలో సౌకర్యాలు కల్పించి ఆదుకుంటామని ప్రజల పక్షాన మా ప్రభుత్వం నిలబడుతుందని అన్ని రంగాల్లో ఆదుకుంటామని చెపుతున్నారు తప్ప మరొకటి లేదన్నారు వచ్చినటువంటి పరిస్థితి ప్రజల సమస్యలను పట్టించుకోవడం లో మంత్రివర్యులు గడ్డం వివేక్ గారు విఫలం చెందారని ప్రజలు ఆరోపిస్తున్నారు, దశాబ్దాలు గడిచిన రోడ్ సౌకర్యానికి నోచుకోకుండా ప్రజలు నానా తంటాలు పడుతున్నారు కనీసం దమ్మి రెడ్డి పేట వచ్చే రోడ్డు కనీసం మెటల్ రోడ్డు లేని పరిస్థితి ఉంది ఇప్పుడు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించి బస్సు ఆర్టీసీ బస్సులు నడిపించాలని ప్రజలు కోరుతున్నారు కావున ఎప్పటికైనా వెంటనే స్పందించి చెన్నూరు ఎమ్మెల్యే మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా తక్షణమే ఇచ్చిన హామీని నెరవేరచాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు పెట్టుబడుల ఆహ్వానం : మంత్రి తుమ్మల

(హైదరాబాద్)

తెలంగాణలో వ్యవసాయ.. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో గ్లోబల్ సమ్మిట్‌లో వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించిన పెట్టుబడుల ఆకర్షణపై సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ కంపెనీల ప్రతినిధులు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణలో వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న అనుకూల పరిస్థితులు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ఉన్న అవకాశాలను మంత్రి వివరించారు. రాష్ట్రంలో విస్తారమైన వ్యవసాయ ఉత్పత్తులు, నాణ్యమైన ముడిసరుకు లభ్యత, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత ఆధునికీకరించడంతో పాటు పెట్టుబడుల ద్వారా కొత్త పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కంపెనీల ప్రతినిధులకు వివరించారు.

రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువను కల్పించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, నిల్వ, ప్యాకేజింగ్, మార్కెటింగ్ వంటి రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు పారిశ్రామిక సంస్థలు ముందుకు రావాలని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

నువ్వు అవుట్ డేటెడ్ ఎమ్మెల్యేవి.. నీకు ఎమ్మెల్యే పోస్టు కలే..

నీ పార్టీ కూడా నీకు టికెట్ ఇవ్వదు...నీ స్థానంలో ముగ్గురు లైన్ లో... అందుకే.. పిచ్చిపట్టినట్లు మా ఎమ్మెల్యే.. నాయిని పై విమర్శలు..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

దోచుకున్నది.. దాచుకున్నది చాలు, పశ్చిమ నియోజక వర్గానికి, ప్రజలకు నువ్వు చేసిన అభివృద్ధి శూన్యం అని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూడా మాజీ చైర్మన్ ఇనగాల వెంకటరామి రెడ్డి అన్నారు. పశ్చిమలో నీకు స్థానం లేదు.. ముగ్గురు ఇప్పటి కే.. మీ పార్టీ హై కమాండ్ ఆదే శాలతో లైన్లో ఉన్నారు. మా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు ఇప్పుడు ఎమ్మెల్యే నే మళ్లీ రాబోయే ఎన్నికల్లో సైతం నాయిని గెలిపి తథ్యం.. గుర్తు పెట్టుకో అని ఆయన అన్నారు. హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, ఇనగాల మాట్లాడుతూ, పగటి కలలు మానుకో కేటీఆర్.. వరంగల్ గడ్డపై విషం చిమ్మితే ప్రజలు మిమ్మల్ని మీ పార్టీని తన్ని తరిమి, కొడతారని ఆయన హెచ్చరించారు.ప్రజా స్వామ్య బద్ధంగా చర్చకు రమ్మంటే దాడులకు తెగబడటం బీఆర్ఎస్ దిగజారుడుతనానికి నిదర్శనం అని ఆయన విమర్శించారు.వందల కోట్లతో వరంగల్ పశ్చిమ అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలపై కార్యాల యం పై దాడులు కొనసాగిస్తు న్నారని ఆయన విమర్శించారు.

నిన్న హనుమకొండలో చోటు చేసుకున్న రాజకీయ ఉద్రిక్త తలు, మరియు ఇటీవల హనుమకొండ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, బుధవారం డీసీసీ భవన్‌లో..జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, డిసిసి ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, తాడిశెట్టి విద్యాసాగర్, టీపీసీసీ నాయకులు, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రాజకుమార్, డీసీసీ కమిటీ సభ్యులు మామిండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, నియోజక వర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు ప్రజాస్వామ్యబద్ధంగా విసిరిన సవాల్‌కు సమాధానం చెప్పలేక, నిన్న బీఆర్ఎస్ శ్రేణులు దాడులకు, ఉద్రిక్త తలకు తెరలేపడం వంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నా రని మండి పడ్డారు. మరో 500 రోజుల్లో కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అధికారం లో ఉండి రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు శాశ్వతంగా ఇంటికి పంపిం చారని అన్నారు. 500 రోజులు కాదు కదా, మరో 5 వేల రోజులైనా కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.పదేళ్ల పాటు పురపాలక శాఖ మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌కు అప్పుడు గుర్తుకురాని వరంగల్ అభివృద్ధి, ఇప్పుడు అధికారం పోగానే గుర్తుకువచ్చిందా అని ప్రశ్నించారు. వరంగల్‌ను ఫ్యూచర్ సిటీ చేస్తానని కేటీఆర్ కబుర్లు చెబుతున్నారని, పదేళ్లలో బడ్జెట్‌లో అంకెల గారడీ తప్ప వరంగల్‌కు ఏం చేశారో చెప్పే దమ్ము లేకనే నిన్న బీఆర్ఎస్ శ్రేణులను రెచ్చగొట్టి కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంపై దాడులు చేయించారని మండిపడ్డారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరితే, సమాధానం చెప్పలేక దాడులకు దిగడం కేటీఆర్ దిగజారుడు రాజకీ యాలకు నిదర్శనమని విమర్శించారు.మామునూరు విమానాశ్రయానికి రూ.205 కోట్లతో భూసేకరణ, రూ.80 కోట్లతో కాళోజీ కళాక్షేత్రం పూర్తి, రూ.550 కోట్లతో తాగునీటి పైపులైన్ల ఆధునీకరణ, రూ.125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ బస్ టెర్మినల్, వేయి స్తంభాల గుడి అభి వృద్ధితో వరంగల్ నగరం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో రైతుల భూములు లాక్కోవడం తప్ప ఎంతమంది స్థానిక యువతకు ఉద్యోగాలు ఇచ్చారో కేటీఆర్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేటీఆర్.. మీరు రాజకీయ సన్యాసం తీసుకోవడానికి ఇప్పుడే సిద్ధమై ఉండండి. పదేళ్ల మీ పాలనలో మహిళా సంఘా లకు పావలా వడ్డీ ఎగ్గొట్టి, ఆడబిడ్డలను మోసం చేసింది మీరు. ప్రజాపాల నలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటికే వేల కోట్ల రూపా యలు ఆదా అవుతు న్నాయి.రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ చీరలు, ఇందిరా కుటుంబ బీమా, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తూ ఆడబిడ్డల ను నిజమైన లక్షాధికారు లను చేస్తున్నది.. మా ప్రభుత్వం....పదేళ్లలో మీరు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి హామీలు అమలు చేయనం దుకు ముందు మీరు, మీ తండ్రి కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకుంటారా? రాష్ట్ర ఐటీ మంత్రిగా పదేళ్లు వెలగ బెట్టిన కేటీఆర్, రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌కు తెచ్చింది కేవలం 4 చిన్న కంపెనీలు, వెయ్యి ఉద్యో గాలా? అని చెప్పుకోవడా నికి సిగ్గుగా లేదా? హైదరా బాద్ చుట్టూ వేల ఎకరాల్లో కంపెనీలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకున్న కేటీఆర్, వరంగల్ యువ తకు మాత్రం మొండి చేయి చూపారు. మా ప్రభుత్వం వచ్చాక మామునూరు విమా నాశ్రయానికి రూ.205 కోట్లతో భూసేకరణ పూర్తి చేసి, వరంగల్‌ను నిజమైన పారిశ్రామిక, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాము.కమీషన్ల కక్కుర్తితో సెంట్రల్ జైలు ను కూల్చి 24 అంతస్తుల ఆసుపత్రి పేరుతో రూ.1,100 కోట్ల అంచనాలను 1,700 కోట్లకు పెంచి, కనీసం 40 శాతం పనులు కూడా పూర్తి చేయకుండా వదిలేసింది మీరు కాదా? కలెక్టరేట్ భవనాలకు రంగులు వేసి, కాంట్రాక్టర్లకు బిల్లులు పెండిం గ్ పెట్టి వెళ్లిపోయారు. అసం పూర్తిగా ఉన్న ఆ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని, రింగ్ రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వ మే.రాచరికపు ఆనవాళు తొలగించి తెలంగా ణ ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా అధికారిక చిహ్నాన్ని రూపొం దిస్తుంటే, కేటీఆర్ దానికి ప్రాంతీయ రంగు పులిమి వరంగల్ ప్రజలను రెచ్చ గొట్టాలని చూస్తున్నారు.

కాకతీయుల కళావైభవానికి ప్రతీక అయిన వేయి స్తంభాల గుడి కల్యాణ మండపాన్ని పదేళ్లలో పట్టించుకోని బీఆర్ఎస్, ఇప్పుడు కాకతీయ తోరణం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించి నట్లుంది. వేయి స్తంభాల గుడి అభివృద్ధికి రూ.20 కోట్లు, భద్రకాళి ఆలయ అభివృద్ధికి నిధులు ఇచ్చి కాకతీయుల చరిత్రను గౌరవిస్తున్నది సీఎం రేవంత్ రెడ్డి.పదేళ్ల బీఆర్ఎస్ పాల నలో యూనివర్సిటీలను నిర్వీర్యం చేసి, కేయూ వీసీ నియామకాలను గాలికి వదిలేసి,ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయి లు వేల కోట్లు పెండింగ్ పెట్టి పేద విద్యార్థుల ఉసురు పోసుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం. ఇప్పుడు మా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తూ, యూనివ ర్సిటీలను బలోపేతం చేస్తుంటే కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తు న్నారు.నిన్న బీఆర్ఎస్ నేతలు సవాల్ విసిరితే, దమ్మున్న కాంగ్రెస్ నాయకులు హనుమకొండ చౌరస్తాలో చర్చకు బయలు దేరారు. కానీ బీఆర్ఎస్ నేతలు చర్చకు వచ్చే ధైర్యం లేక, దొంగచాటుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై రాళ్లు,కోడిగుడ్లతో దాడులకు దిగారు. శాంతియుతంగా చర్చకు వెళ్లిన మా నాయ కులను పోలీసులు అదుపు లోకి తీసుకుంటే నేను స్వయంగా కేయూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి విడిపించాను. కేటీఆర్ రెచ్చగొట్టే ప్రసంగాల వల్లే నిన్న హనుమకొండలో ఉద్రిక్తత నెలకొంది.కుడా భూములపై కేటీఆర్ అసత్య ప్రచారాలు మానుకోవాలని, బీఆర్ఎస్ హయాంలో కబ్జా లకు గురైన వందల కోట్ల రూపాయల విలువైన కుడా ఆస్తులను కాంగ్రెస్ ప్రభు త్వం కాపాడుతోందని వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు.

ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అవినీతి కేసుల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే కేటీఆర్ ప్రభుత్వంపై బురద జల్లుతు న్నారని ఆరోపిం చారు.ఈ విలేకరుల సమావేశం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మామిండ్ల రాజు, తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నవ్వుల పూలంగి రేలంగి

నవంబర్ 26... హాస్య చక్రవర్తి రేలంగి వర్ధంతి



కమెడియన్‌గా, విలన్‌గా, క్యారెక్టర్ నటుడిగా, తన ప్రతిభను అన్ని కోణాల్లో ఆవిష్కరించిన హాస్య చక్రవర్తి రేలంగి. తెలుగు సినీ హాస్య నటుల్లో తొలి పద్మశ్రీ పురస్కారం అందుకున్న కామెడీ కింగ్. తెలుగు సినీ హాస్య సామ్రాజ్యాన్ని దాదాపు రెండు దశాబ్దాలు ఏకఛత్రాధిపత్యంగా ఏలిన హాస్యపు రారాజు రేలంగి. తెలుగు ప్రజల ఆదరాన్ని చూరగొన్నారు. 'మా రేలంగోడు' అని అభిమానంగా పిలిపించుకున్నారు. చెప్పులు లేకుండా నడచిన పాండీ బజారులో ఏనుగు అంబారీమీద ఊరేగాడు. పుట్టి పెరిగిన నేలమీద ఆయన గజారోహణం చేయించు కున్నారు. అసాధ్యాలను సాధ్యాలుగా మలుచు కున్నారు. అగ్రశ్రేణి హీరో రామారావు చేత బావా' ' అని ప్రేమతో, ఆదరంగా పిలిపించు కున్నారు. నటీనటుల చేత, జర్నలిస్టుల చేత సత్కారాలు పొందారు. దేశాధ్యక్షుని చేతి మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకొని తొలి హాస్యనటుడిగా చరిత్ర పుటల కెక్కారు... పుట్టిన నేలతల్లిని మరవకుండా చివరి దశలో అక్కడే తనువు చాలిం చారు. అంతటి గొప్ప పాత తరం నటుడైన రేలంగి వెంకట రామయ్య (13 ఆగస్టు 1910 – 26 నవంబర్ 1975) వర్ధంతి సందర్భంగా ఆయన జీవన ప్రస్థానంలో ప్రత్యేకతల గురించి తెలిపే చిరు ప్రయత్నం ఇది.

రేలంగి తొలిరోజుల్లో తనపాటలు తనే పాడు కునేవారు. 'పాతాళ భైరవి'లో 'వినవే బాలా నా ప్రేమ గోలా', 'తాళలేనే నే తాళలేనే అమ్మలారా ఓయమ్మలారా', పాటలు; విప్ర నారాయణ సినిమాలో 'ఆడది అంటే లయంలయం ఆ నీడంటేనే భయం భయం' పాట; మిస్సమ్మ సినిమాలో 'ధర్మం చెయ్ బాబూ కాణీ ధర్మం చెయ్ బాబూ', 'సీతారాం సీతారాం, సీతారాం జై సీతారాం'; ఎత్తుకు పైఎత్తు చిత్రంలో 'ఎవడను కున్నావు' పాటలు వాటిలో కొన్ని మాత్రమే. సినిమాలన్నిటి లోనూ వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ, పాత్రోచితంగా సంభాషణలు నొక్కి వక్కాణించడం హాస్యనటుడిగా ఒక్క రేలంగికే సాధ్యమైంది. అందుకే హీరోతో సమాన ప్రాధా న్యంగా ఉండేలా రచయితలు రేలంగి పాత్రలను తీర్చిదిద్దారు. ఒక హీరో మరియు హీరోయిన్‌కు లభించే జీతం వలె రేలంగి వెంకట రామయ్యకు భారీ మొత్తాన్ని అందించారు. జెమినీ వారు నిర్మించిన 'బాల నాగమ్మ' (1942) చిత్రంలో తలారి రాముడు పాత్ర పోషించిన రేలంగి మళ్ళీ పదిహేడు సంవత్సరాల తరువాత శ్రీవేంకట రామణా వారు నిర్మించిన 'బాల నాగమ్మ' (1959) చిత్రంలో అదే పాత్రను పోషించడం విశేషం. అలాగే 'గొల్లభామ' (1947) చిత్రంలో ధరించిన విదూషకుడి పాత్రనే ఇరవై ఏళ్ల తరవాత 'భామా విజయం' (1967) చిత్రంలో తిరిగి పోషించారు.

రేలంగి పోషించిన ఏ పాత్రైనా కథలో ప్రధాన భాగంగా ఉండేదే కానీ, అతికించినట్లు వుండేది కాదు. 'చెంచులక్ష్మి' చిత్రంలో నారదునిగా 'నీలగగన ఘన శ్యామా దేవా' అనే హరినామ కీర్తన చేస్తూ నటిస్తుంటే ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. రేలంగి కోసం 'సరదా సరదా సిగిరెట్టు ఇది దొరల్ తాగు బల్ సిగిరెట్టు' (సిరి సంపదలు), అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే (కులగోత్రాలు), హరి గోవింద గోవింద (వెలుగు నీడలు), ఇంగ్లీషులోన మ్యారేజి (ఆరాధన), గనగజా తనయం సహృదయం (వాగ్దానం), చెక్కిలి మీద చెయ్యి జేర్చి చిన్నదానా (మాంగల్యబలం), ఆ దేవుడు మనిషిగ పుట్టాలిరా (అంతస్తులు), నీసోకు చూడకుండ నవనీతమ్మో'శ్రీ (తోడికోడళ్ళు), భలే చాన్సులే బలే చాన్సులే (ఇల్లరికం) వంటి ఎన్నో సరదా పాటలు ఆరోజుల్లో సినిమాల్లో పెడితే ప్రేక్షకులు ఎంతబాగా ఆదరించారో చెప్పాల్సిన పనే లేదు. రేలంగి నటించిన చివరి సినిమా ఎన్టీఆర్ నటించిన 'నిప్పులాంటి మనిషి. 1970లో భారత ప్రభుత్వం రేలంగికి 'పద్మశ్రీ' అవార్డు ఇచ్చి సత్కరిం చింది. పద్మ పురస్కారం అందు కున్న తొలి హాస్య నటుడు రేలంగి కావడం విశేషం. శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయానికి రేలంగి సెనేట్ సభ్యుడుగా వ్యవహరించారు. ఆంధ్ర నాటక కళాపరిషత్తు, హైదరాబాదు వారు 1955లో రేలంగికి ఘనసత్కారం చేశారు. తనవద్ద పనిచేసిన డ్రైవరుకు వృద్ధాప్యం వలన కళ్లు కనుపించక పోతే, అతనికి ఒక ఇల్లు కట్టించి నెలనెలా పించను వచ్చేలా కొంత పెద్ద మొత్తాన్ని బ్యాంకులో వేసి ఆదుకున్న మానవతా మూర్తి ఆయన. రేలంగి వృద్ధిలోకి వచ్చాక కష్టాలను, కష్టాలలో ఆదుకున్న మిత్రులను మరచి పోలేదు. తను తిండితిప్పలు లేకుండా అవస్థ పడిన వాడు కనుక, తను భోజనం చేసేటప్పుడు కనీసం పాతిక మందికి భోజనం పెట్టే సదాచారాన్ని పాటించారు.

నాటి అగ్ర కథా నాయకులు రామారావు, నాగేశ్వరరావు కన్నా ముందే చిత్రసీమలో అడుగు పెట్టినవాడు కావడంతో ఇద్దరూ రేలంగిని ఎంతగానో గౌరవించేవారు. వర విక్రయం సినిమాలో భానుమతి నటించ డానికి కారకులు రేలంగి. అలాగే అంజలీదేవి 'గొల్లభామ'లో నటించడానికి ఆమెను పుల్లయ్యకు పరిచయం చేసిన వ్యక్తి రేలంగి. రేలంగి కాస్టింగ్ ఏజంటుగా పనిచేస్తుండడంతో కృష్ణవేణి, పుష్పవల్లి, హైమవతి, భానుమతి, అంజలీదేవి వంటి నటీమణుల్ని సినిమాల్లో పరిచయం చేసే గొప్ప అవకాశం రేలంగికి దక్కింది. 1910 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని రావులపాలంలో జన్మించి, 65 వ ఏట 1975 సంవత్సరంలో మరణించిన రేలంగి తెలుగు సినిమా మనగలిగినంత కాలం హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి

బీఆర్ఎస్ అవినీతి పాలన, కాంగ్రెస్ అసమర్థ హామీలతో నియోజకవర్గం ఆగమైంది.

బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పిలుపు



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలో రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఈరోజు భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు దనసరి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ వరంగల్ జిల్లా ప్రభారి కొండపల్లి శ్రీధర్ రెడ్డి

, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు మరియు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను, ముఖ్యంగా రైతులకు అందిస్తున్న 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి', యూరియా బస్తాలపై అందిస్తున్న భారీ సబ్సిడీలు మరియు ఇతర వ్యవసాయ సేవలను గ్రామగ్రామాన ప్రతి ఇంటికీ చేరేలా వివరించాలని సూచించారు. అలాగే ూ×= అంశంపై కాంగ్రెస్ పార్టీ మరియు ఇండి (×చీణ×) కూటమి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ కూటమి చేస్తున్న తప్పుడు ప్రచారాలను క్షేత్రస్థాయిలోనే తిప్పికొట్టి, అసలు వాస్తవాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని నాయకులు స్పష్టం చేశారు.

పార్టీ విజయానికి కార్యకర్తలే అసలైన బలమని, నిస్వార్థంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షాల ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేయాలని, అదే సమయంలో తమ గ్రామం మరియు మండల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తోడ్పడాలని ఆకాంక్షించారు.పార్టీ సంస్థాగత నిర్మాణంపై నాయకులు ప్రత్యేకంగా దిశానిర్దేశం చేస్తూ, క్షేత్రస్థాయిలో బిజెపిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు అన్ని కమిటీలను పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలని, ముఖ్యంగా ప్రతి బూత్‌లో 'బూత్ కమిటీలు', 'పన్నా ప్రముఖ్'ల నియామకాలను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు.

రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై నాయకులు మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రెండూ ప్రజలను నిలువునా మోసం చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని తీవ్రంగా విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టితే, నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కాని ఆరు గ్యారెంటీలు హామీల పేరుతో ప్రజలను వంచించిందని మండిపడ్డారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, పింఛన్ల పెంపు, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయడంలో ప్రస్తుత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ రెండు పార్టీల ప్రజావ్యతిరేక విధానాలు, వైఫల్యాలను గ్రామగ్రామాన ప్రజలకు వివరించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి కార్యకర్తలు నిరంతరం పోరాటాలు చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రభారీ బండి సాంబయ్య యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డపెల్లి నరసింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, కౌన్సిలర్ జూలూరి రోజారాణి,కట్ల రాంచందర్ రెడ్డి, వనపర్తి మల్లయ్య, తడక అశోక్, దుంకదువ్వ రంజిత్, సంగం శంకర్, మండల పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ఆర్ గార్డెన్స్‌లో నూతన చేయూత పింఛన్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు..



టిసత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని లోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతోలి కలిసి మంత్రి నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేయడంతో పాటు 200 కళ్యాణలక్ష్మి, 117 ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చే నాటికి గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అప్పుల కారణంగా సుమారు రూ. 8 లక్షల కోట్ల ఆర్థిక భారం ఉందని తెలిపారు. ఒకవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తూనే, మరోవైపు ఎన్నికల సమయంలో పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని స్పష్టం చేశారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులు నెలకొన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితర అర్హులైన వర్గాలకు సుమారు 4.7 లక్షల కొత్త చేయూత పింఛన్లు మంజూరు చేశామని తెలిపారు. పేదలు, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్నబియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఈ పథకం అమలుకు ప్రభుత్వం ఇప్పటివరకు ఆర్టీసీకి సుమారు రూ. 13 వేల కోట్లు చెల్లించిందని వివరించారు.

ఆరోగ్యశ్రీ వైద్య చికిత్స పరిమితిని రూ. 10 లక్షలకు పెంచామని, 25 లక్షల మంది రైతులకు సుమారు రూ. 21 వేల కోట్ల మేరకు రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద ఎకరాకు అందించే పెట్టుబడి సాయాన్ని రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు పెంచడంతో పాటు, సన్నధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని చెప్పారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి కుటుంబ సభ్యులు, నామినీ వివరాలను సక్రమంగా అందించి అధికారులకు సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు మరియు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నూతన పింఛను లబ్ధిదారులు, కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన బండి సంజయ్ కృషి..

రెండు రైల్వే స్టేషన్లకు గ్రీన్ సిగ్నల్



(కరీంనగర్)

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వే ప్రాజెక్టులు, ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన కృషి ఫలించింది. జమ్మికుంట, ఉప్పల్ రైల్వే స్టేషన్ల ఆధునీకరణకు దక్షిణ మధ్య రైల్వే అంగీకరించింది. సికింద్రాబాద్ రైల్ నిలయంలో జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, డీజీఎం కిరణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో ఇవాళ కేంద్ర మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత మూడేళ్లుగా కరీంనగర్ పరిధిలో రైల్వే పనులు ఆశించిన స్థాయిలో సాగకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

కొండగట్టు స్టేషన్ నిర్మాణంపై అధ్యయనం.. జమ్మికుంట, ఉప్పల్ స్టేషన్లలో ప్లాట్‌ఫారాల పొడిగింపు, షెడ్లు, వెయిటింగ్ హాల్స్, తాగునీటి సౌకర్యాల కల్పనకు అధికారుల బృందాన్ని పంపి నెల రోజుల్లో సానుకూల నిర్ణయం తీసుకుంటామని రైల్వే జీఎం హామీ ఇచ్చారు. జమ్మికుంటలో రోడ్ అండర్ పాస్, వ్యాగన్ ఓర్ లోడింగ్-అన్‌లోడింగ్ పాయింట్ ఏర్పాటుకు అంగీకరించారు. ఉప్పల్ స్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటుకు త్వరలోనే ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం కొండగట్టు అంజన్న ఆలయానికి సమీపంలోనే రైల్వే స్టేషన్ నిర్మాణ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి కేంద్రానికి నివేదిక పంపుతామని తెలిపారు. కొత్తపల్లి--మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను డిసెంబర్ నాటికి సిరిసిల్ల వరకు, వచ్చే ఏడాది జూన్ నాటికి వేములవాడ వరకు, 2028 చివరి నాటికి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని వివరించారు.

శబరిమలకు ప్రత్యేక రైళ్లు నడపండి.. కరీంనగర్-తిరుపతి రైలును వారానికి 3 లేదా 4 సార్లు నడపాలని, ఈ సీజన్‌లో శబరిమలకు వారానికి రెండు ప్రత్యేక రైళ్లు నడపాలని బండి సంజయ్ కోరారు. అలాగే పెద్దపల్లిలో చెన్నై--భగత్ కీ కోఠి ఎక్స్‌ప్రెస్‌కు, జమ్మికుంటలో సికింద్రాబాద్--దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు హాల్టింగ్ కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. కొత్తపల్లి గూడ్స్ షెడ్‌ను తక్షణమే వినియోగంలోకి తేవాలని, శిథిలావస్థలో ఉన్న కరీంనగర్ రిజర్వేషన్ సెంటర్‌కు ఎంపీ లాడ్స్ లేదా కార్పొరేషన్ నిధులతో మరమ్మతులు చేయించి పనివేళలు పొడిగించాలని మంత్రి సూచించారు. కరీంనగర్ స్టేషన్‌లో టాయిలెట్ల నిర్వహణపై తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

కార్తికదీపం వివాదం.. సుప్రీంకోర్టుకు విజయ్ ప్రభుత్వం క్షమాపణలు..

(దిల్లీ)

కార్తిక దీపం వివాదం నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు క్షమాపణలు చెప్పింది. తమిళనాడులోని మదురై తిరుప్పరంకుండ్రం కొండపై ఎప్పటిలానే ఉచ్చిప్పిళ్లైయార్ ఆలయ దీప మండపంపైనే మహాదీపం వెలిగించారు. ఇక్కడి కొండపై ఉన్న సిక్కందర్ దర్గా వద్ద పురాతన రాతి స్తంభంపై దీపాన్ని వెలిగించాలనే దానిపై వివాదం కొన్నేళ్లుగా కొనసాగుతోంది. అక్కడే దీపం వెలిగించాలని గత ఏడాది మద్రాస్ హైకోర్టు మదురై ధర్మాసనం ఉత్తర్వులు ఇవ్వగా అవి అమలు కాలేదు. ఈ ఏడాది మాత్రమే రాతి స్తంభంపై కార్తికదీపం వెలిగించాలని సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది. ఆ ఉత్తర్వులనూ మంగళవారం పాటించలేదు. ఆలయ యంత్రాంగం అనుమతించకపోవడం వల్లే రాతి స్తంభంపై దీపం వెలిగించలేకపోయామని బుధవారం తమిళనాడు ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. కోర్టు ఉత్తర్వులు అమలు చేయడానికి తాను అన్నివిధాలుగా ప్రయత్నించానని మదురై కలెక్టర్ సుప్రీంకోర్టు వెల్లడించారు. కొండపై ఉన్న రాతిస్తంభం వద్ద దీపాన్ని వెలిగించడం వల్ల తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలు దెబ్బతింటాయని ఆలయ ట్రస్టీలు అభ్యంతరం వ్యక్తంచేసినట్లు పేర్కొన్నారు. దాంతో తిరుప్పరంకుండ్రం కొండపై ఎప్పటిలానే ఉచ్చిప్పిళ్లైయార్ ఆలయ దీప మండపంపైనే మహాదీపం వెలిగిందని చెప్పారు. ఇదిలా ఉంటే.. ఈ చర్యను కోర్టు ధిక్కరణగా పరిగణించాలంటూ పిటిషనర్లు చేసిన అభ్యర్థనలను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో హెచ్ఎండీఏ కార్యాలయ ముట్టడి

భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు



ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్‌పల్లి)

కూకట్‌పల్లిలోని హుడా ట్రక్ పార్క్ భూములు, హౌసింగ్ బోర్డు భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ వేలం వేయకుండా ప్రజా అవసరాలకే వినియోగించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గత కొన్ని రోజులుగా నిరసన దీక్షలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ భూములను పార్కులు, ఆటస్థలాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగించాలని, భవిష్యత్ తరాలకు అవసరమైన భూములను అమ్ముకుంటూ పోతే రాబోయే తరాల భవిష్యత్తు అంధకారమవుతుందని ఆయన స్పష్టం చేస్తున్నారు.అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడకుండా భూముల వేలం ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్న నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హెచ్ఎండీఏ కార్యాలయ ముట్టడికి తరలివెళ్లారు.

ఈ సందర్భంగా పోలీసులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల కోసం పోరాడుతున్న తమ గొంతును ఎన్ని విధాలుగా నొక్కినా ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ పోతే ప్రజలు ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

3లో

థైరాయిడ్‌ను నిర్లక్ష్యం చేయొద్దు..

ప్రొటీన్ లోపం ఆరోగ్యానికి ఎంత హానికరమో తెలుసా..?



ప్రొటీన్ అనేది అత్యంత ముఖ్యమైన స్థూల పోషకం. ప్రోటీన్ కేవలం కండరాల నిర్మాణానికి మాత్రమే తోడ్పడదు. శరీరంలోని ప్రతి కణం, కణజాలం, అవయవాల పనితీరుకు అవసరం. హార్మోన్లు, ఎంజైమ్‌లు, రోగనిరోధక కణాలు, రవాణా ప్రొటీన్ల ఉత్పత్తిలో ప్రొటీన్ కీలకపాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో మనం తగినంత ప్రొటీన్ తీసుకోనప్పుడు మన శరీరం వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

కండరాల బలహీనత: ఈ కండరాల బలహీనత అనేది ప్రోటీన్ లోపానికి అత్యంత స్పష్టమైన సంకేతం. శరీరానికి తగినంత ప్రొటీన్ అందనప్పుడు అది తన కండర కణజాలాలను విచ్ఛిన్నం చేసి అవసరమైన అమైనోఆమ్లాలను పొందుతుంది. దీనివల్ల కండరాల బలం తగ్గి.. బలహీనత, అలసట, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది లాంటి సమస్యలు కలుగుతాయి. వ్యాయామం చేసినా కండరాలు పెరగకపోవడాన్ని, క్షీణించడాన్ని గమనించవచ్చు.

రోగనిరోధక వ్యవస్థ బలహీనం: మన రోగనిరోధక వ్యవస్థలోని కణాలు, ముఖ్యంగా యాంటీబాడీస్ ప్రొటీన్‌తో తయారవుతాయి. కాబట్టి ప్రొటీన్ లోపం రోగనిరోధక శక్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దానివల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ తదితర వ్యాధులకు గురవుతుంది. కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టడం, తరచుగా అనారోగ్యాల బారిన పడటం లాంటివి సంభవిస్తాయి.

జుట్టు సమస్యలు: జుట్టు ప్రధానంగా ప్రొటీన్ (కెరాటిన్) తో తయారవుతుంది. ప్రొటీన్ లోపంవల్ల జుట్టు సన్నబడటం, పొడిబారడం, బలహీనపడటం,విపరీతంగా రాలిపోవడంలాంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు జుట్టు రంగు కూడా మారిపోయే అవకాశం ఉంది.

చర్మ సమస్యలు: ప్రొటీన్ లోపం చర్మ సమస్యలకు కూడా దారితీస్తుంది. కొల్లాజెన్, ఎలాస్టిన్ అనే ప్రోటీన్లు చర్మం స్థితిస్థాపకతకు, ఆరోగ్యానికి అవసరం. ఈ కొల్లాజెన్, ఎలాస్టిన్ లోపంతో చర్మ సంబంధ సమస్యలు వస్తాయి. చర్మం పొడిగా, పొలుసులుగా మారుతుంది. అదేవిధంగా చర్మంపై పగుళ్లు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

గోర్లు పెలుసుబారడం: చేతుల, కాళ్ల గోర్ల ఆరోగ్యానికి కూడా ప్రొటీన్ దోహదపడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల గోర్లు పెలుసు గామారడం, సులభంగా విరిగిపోవడం, గోర్లపై గీతలు ఏర్పడటం లాంటి సమస్యలు వస్తాయి.

ఎడీమా (వాపు): ఎడీమా శరీరంలో ద్రవ సమతుల్యత లోపంవల్ల వస్తుంది. ప్రొటీన్‌లు రక్తంలో ప్లాస్మా ఆంకోటిక్ పీడనాన్ని నిర్వహించడంలో సాయపడతాయి. ఈ పీడనం రక్తనాళాల నుంచి కణజాలంలోకి ద్రవం లీక్ అవ్వకుండా నిరోధిస్తుంది. ప్రొటీన్ లోపంవల్ల ఈ పీడనం తగ్గుతుంది. ఫలితంగా ద్రవం కణజాలాలలో పేరుకుపోయి కాళ్లు, చీలమండలు, పాదాలు, చేతుల్లో వాపు వస్తుంది.

బలహీన ఎముకలు: ప్రొటీన్ ఎముకల ఆరోగ్యంలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది. ఇది కాల్షియం శోషణ, ఎముకల సాంద్రతకు సాయపడుతుంది. తగినంత ప్రొటీన్ లేకపోతే ఎముకలు బలహీనపడి వాటిలో పగుళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది.


బరువు పెరగడం: ప్రొటీన్ శరీరానికి సంతృప్తిని పెంచుతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. ప్రొటీన్ తక్కువగా ఉండే ఆహారం తీసుకున్నప్పుడు ఆకలి ఎక్కువగా ఉంటుంది. దాంతో అతిగా తింటాం. ఫలితంగా బరువు పెరిగే అవకాశం ఉంది.

శక్తి హీనత: ప్రొటీన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. హిమోగ్లోబిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల రక్తహీనత ఏర్పడి తీవ్రమైన అలసట, బలహీనత, తల తిరగడం లాంటి సమస్యలు సంభవిస్తాయి.

ఎంత ప్రోటీన్ అవసరం..?: ఒక సాధారణ ఆరోగ్యవంతుడైన వ్యక్తికి ప్రతి కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ అవసరం. అయితే నిత్యం వ్యాయామం చేసేవారికి, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు, వృద్ధులకు, కొన్ని అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి ప్రొటీన్ అవసరం కొంత ఎక్కువగా ఉంటుంది.

ప్రొటీన్ రిచ్ ఫుడ్స్: మాంసం, చేపలు, గుడ్లు, పాలు, పెరుగు, చీజ్, పప్పులు, బీన్స్, చిక్కుళ్ళు, కాయధాన్యాలు, గింజలు లాంటి వాటిలో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

థైరాయిడ్‌ను నిర్లక్ష్యం చేయొద్దు



నేటి రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో థైరాయిడ్ ప్రధానమైంది. ఇది చాలా సున్నితమైన సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే అనేక కాంప్లికేషన్స్ ఎదురవుతాయి. అందుకే ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. థైరాయిడ్ ఉన్నట్లుగా తెలిసిన తర్వాత డాక్టరు సూచనలు పాటించటం ముఖ్యం. మందుల వాడకం, తినే ఆహారం విషయంలోనూ కొన్ని జాగ్రత్తలు పాటించటం అత్యుత్తమం. అందుకే ఒత్తిడులకు దూరంగా ఉంటూ ప్రతిరోజూ కొంత సమయమైనా వ్యాయామానికి కేటాయించాలి. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. థైరాయిడ్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

శరీర జీవక్రియలన్నీ సక్రమంగా జరగాలంటే థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పని చేయాలి. థైరాయిడ్ గ్రంథి నుంచి విడుదలైన హార్మోన్లు రక్తప్రవాహంలో కలిసి చాలా కీలకమైన జీవక్రియలను నిర్వహిస్తుంటాయి. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ%౫% ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. శరీరం శక్తిని వినియోగించుకునేందుకు, వెచ్చగా ఉండేందుకు, మెదడు, గుండె, కండరాలు, ఇతర అవయవాలు సక్రమంగా పని చేసేందుకు అవసరమైన హార్మోన్లను ఈ గ్రంధి ఉత్పత్తి చేస్తుంది. నిశ్చల జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, అయోడిన్ లోపం, ఆటో ఇమ్యూనిటీ కారణంగా థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. థైరాయిడ్ సమస్య ఉంటే.. జీవక్రియలు సజావుగా జరగడానికి సరిపడ థైరాక్సిన్ హార్మోన్‌ను థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేయలేదు. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి.


శరీర విధులపై ప్రభావం: థైరాయిడ్ గ్రంథి మెడ మధ్య స్వరపేటిక క్రింద భాగాన, కాలర్ ఎముక పైన సీతాకోక చిలుకను పోలిన ఆకారంలో ఉంటుంది. శరీరం పనితీరుకు అవసరమైన హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ గ్రంథి ద్వారా స్రవించే హార్మోన్ల కారణంగానే మానవ శరీరంలో జీవక్రియలు, అభివృద్ధి సక్రమంగా జరుగుతాయి. థైరాయిడ్ గ్రంథిలో ఏదైనా సమస్య ఏర్పడితే అది మొత్తం శరీర విధులను ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ వ్యాధి ఒక దీర్ఘ కాలిక సమస్య. ఈ వ్యాధితో బాధపడే వారు అనేక ఆరోగ్య సమస్యలను (హృదయ స్పందన రేటు, మానసిక స్థితి, శరీరంలో శక్తి స్థాయిలు, జీవక్రియలు, ఎముకల ఆరోగ్యం, గర్భధారణ, శరీర ఉష్ణోగ్రత, కొవ్వు నియంత్రణ) ఎదుర్కోవాల్సి ఉంటుంది. థైరాయిడ్ వ్యాధి అనేది లింగం, వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా రావొచ్చు. అయితే ఈ సమస్య మగవారి కంటే ఆడవారిలోనే దాదాపు రెండింతలు ఎక్కువగా కనిపిస్తుంది.

డిఎస్‌హెచ్‌తో నిర్ధారణ: థైరాయిడ్ గ్రంధి ముఖ్యంగా రెండు ప్రధాన హార్మోన్లను థైరాక్సిన్ (టి-4), ట్రైయోడోథైరోనిన్ (టి-3)ని తయారు చేస్తుంది. టి 3, టి 4 హార్మోన్లు అనేవి మన శరీరంలోని అవయవాల జీవక్రియలకు సంబంధించిన హార్మోన్లు. ఈ హార్మోన్లు శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తాయి. టి3, టి 4 తయారీకి టిఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్) అనేది అవసరం. ఎప్పుడైతే శరీరంలో టి 3, టి 4 తగ్గుతాయో, అప్పుడు వీటి ఉత్పత్తిని పెంచడానికి టిఎస్‌హెచ్ విడుదల అవుతుంది. ముఖ్యంగా థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్థాయిని తెలుసుకోవడానికి టిఎస్‌హెచ్ పరీక్ష నిర్వహిస్తారు. టిఎస్‌హెచ్ సాధారణ స్థాయి పిఐయు/ ఎంల్ 0.35-5.50 సిఎల్ఐఎ వరకూ టిఎస్‌హెచ్ ఉంటుంది. 5.5 దాటితే టిఎస్‌హెచ్ స్థాయిని హైపోథైరాయిడ్‌గా పరిగణిస్తారు. అదేవిధంగా టిఎస్‌హెచ్ స్థాయి 0.4 ఎం యు/ ఎల్‌కంటే తక్కువగా ఉంటే హైపర్ థైరాయిడ్‌గా పరిగణిస్తారు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి: శరీరంలో థైరాయిడ్ హార్మోన్ అధికంగా ఉత్పత్తి అయినప్పుడు 'హైపర్ థైరాయిడిజం', అదేవిధంగా థైరాయిడ్ హార్మోన్ తక్కువ పరిమాణంలో ఉత్పత్తి అయినప్పుడు 'హైపోథైరాయిడిజం' సమస్యల భారిన పడతారు.


డాక్టర్‌ను సంప్రదించటం మేలు: థైరాయిడ్ గ్రంథిలో వాపు లేదా అసౌకర్యంగా ఉన్నట్లు అయితే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ఒకవేళ రక్త పరీక్షలో బాగున్నప్పటికీ గొంతు ముందు భాగంలో గడ్డ లాగా, లేక వాపు లాగా ఉంటే, నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా మేరకు వెంటనే గొంతు స్కాన్ చేయించడం వంటివి చేయాలి. అవసరమైతే ఆ వాపుకు (ఎఫ్ఎన్ఎసి) పరీక్ష వంటివి కూడా తప్పక చేయించాలి. కుటుంబంలో గాయిటర్ లాంటి థైరాయిడ్ జబ్బు ఉన్నవాళ్లు అతిగా ఫ్రైడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, సోయా ఉత్పత్తి ఆహారం, క్యాబేజీ తినడం వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. తగినంతగా అయోడిన్, థైరాయిడ్ హార్మోన్‌ను కలిగి ఉండడం (థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా ఉత్పత్తి కావడానికి అయోడిన్ ఎంతో అవసరం. ఆహారంలో అయోడిన్ తగినంత లేకపోతే థైరాయిడ్ హార్మోన్ అనేది అవసరమైనంత విడుదల కాదు, దీంతో థైరాయిడ్ గ్లాండ్ కూడా వాపుకు గురవుతుంది). థైరాయిడ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది కావున ప్రొటీన్స్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. థైరాయిడ్ సమస్య ఉన్న వారు శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి. డాక్టర్ సూచనల మేరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఒత్తిడి, ఆందోళనలను అదుపులో ఉంచుకోవాలి. వైద్యులు సిఫారసు చేసిన ట్యాబ్లెట్లను ప్రతి రోజూ క్రమం తప్పకుండా వేసుకోవాలి. థైరాయిడ్ టాబ్లెట్ వేసుకున్నాక ఇతర టాబ్లెట్స్ వేసుకోకూడదు. థైరాయిడ్ టాబ్లెట్లకు ఎండ తగలడం వలన కూడా వాటి ప్రభావం తగ్గిపోగలదు. కాబట్టి వాటిని ఎండ తగలని స్థలంలో పెట్టుకోవాలి.

గుండె బలహీన పడిందనేందుకు ప్రధాన సంకేతాలు



హృద్రోగ లక్షణాలంటే మనకు సాధారణంగా ఛాతిలో నొప్పే గుర్తుకు వస్తుంది. అయితే, ఆహారం అరగకపోవడం, దగ్గు, గాయాలు వంటివి కూడా ఛాతి నొప్పికి కారణంగా కావచ్చు. ఇక గుండె బలహీన పడిందనేందుకు ఇతర అనేక లక్షణాలు కూడా ఉన్నాయి. మరి అవేంటో ఈ కథనంలో తెలుసుకుందాం. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయంటే అనుమానించాల్సిందే. గుండెకు రక్తప్రసరణ తగ్గినప్పుడు ఊపిరితిత్తుల్లో నీరు పేరుకుంటుంది. ఇలాంటప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వస్తాయి. తగినంత రెస్టు తీసుకున్నా కూడా నీరసం వదలట్లేదంటే గుండె బలహీనపడిందని అర్థం. గుండె ద్వారా కండరాలు, ఇతర శరీర భాగాలకు ఆక్సిజనేటెడ్ రక్తం తగినంతగా సరఫరా కాకపోతే ఇలాంటి పరిస్థితి తలెత్తుతుంది. మెట్లు ఎక్కాలన్నా, బరువైన వస్తువులు మోసుకెళ్లాలన్నా ఇబ్బందులు ఎదురవుతాయి. ఎంత రెస్టు తీసుకున్నా నిత్యం నీరసం వేధిస్తోందంటే వెంటనే అప్రమత్తం కావాలని నిపుణులు చెబుతున్నారు.శరీరంలో రక్తప్రసరణ సజావుగా సాగాలంటే గుండె ఆరోగ్యంగా ఉండాలి. గుండె బలహీనపడ్డ సందర్భాల్లో రక్తాన్ని ఇతర భాగాలకు పూర్తిస్థాయిలో పంప్ చేయలేదు. దీంతో, శరీర భాగాల్లో పలు చోట్ల నీరు (ఫ్లూయిడ్స్) పేరుకుంటుంది. దీన్ని వైద్య పరిభాషలో ఎడిమా అని అంటారు. కాళ్లు, మడమల్లో వాపునకు ఎడిమానే కారణం. ఒకే చోట కదలకుండా కూర్చొంటే ఈ వాపు మరింత ఎక్కువ అవుతుంది. ఎడిమా ఉన్నప్పుడు ఒక్కోసారి దిగువ శరీర భాగం మొత్తం బరువుగా అనిపిస్తుంది. గుండె చలనంలో మార్పులపై నిత్యం దృష్టి పెట్టిఉంచాలి. గుండెఆరోగ్యానికిఇది ప్రధాన సంకేతం. గుండె చలనంలో అసాధారణ మార్పులు (ఎరిథ్మియా), దడ ఎక్కువ గా వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. గుండె బలహీనప డ్డప్పుడు మెదడుకు కూడా రక్త సరఫరా తగ్గుతుంది. ఫలితంగా తలతిరగటం, స్పృహతప్పడం, నిత్యం మత్తుగా ఉండటం వంటి సమస్యలు మొదలవుతాయి. కాస్త శ్రమ పడ్డా కూడా శరీరం వణుకుతున్నట్టు అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే గుండె బలహీనపడుతున్నట్టుగా భావించాలని నిపుణులు చెబుతున్నారు. అలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

ఆశాదీపం



రామాపురం అనే చిన్న పల్లెటూరిలో, కష్టపడి పనిచేసే రాముడు అనే రైతు ఉన్నాడు. అతని ఊరికి నీటి సమస్య ఉంది. అక్కడి పంట నేలంతా వర్షాలు సరిగా కురవక, ఎండిపోయి బీటలు వారేది. పొలాలు పచ్చబడక, రైతులు కన్నీరు పెట్టేవారు. రాముడికి శుభోద్ అనే పదేళ్ల కొడుకు ఉన్నాడు. శుభోద్ చిన్నవాడే అయినా, ఊరి కష్టాన్ని అర్థం చేసుకునేంత సున్నితమైన మనసున్నవాడు. వర్షం పడినప్పుడల్లా, ఇంటి పైకప్పుల నుంచి కారిపోయే నీటిని చూసి, 'అయ్యో, ఇంత నీరు వృథాగా పోతోందే!' అని బాధపడేవాడు. ఒక రోజు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. తన పెంకుటింటి పైనుండి నీరు పెద్ద ధారల్లా కిందకు దూకుతోంది. శుభోద్ ఆ ధారను చూస్తూ ఉండగా, మెరుపులాంటి ఆలోచన ఒకటి అతని మదిలో మెరిసింది. వెంటనే తండ్రి దగ్గరికి వెళ్లి 'నాన్నా! మన ఇంటి పైకప్పు మీద పడే వర్షపు నీటిని ఒక గుంట తవ్వి అందులో నిల్వ పెట్టుకుంటే బాగుంటుంది కదా?' అని చెప్పాడు. మరుసటి రోజే, తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి పని మొదలుపెట్టారు. ఇంటి పక్కన పెద్ద గుంట తవ్వారు. నీటిని గుంటలోకి మళ్ళించడానికి కొన్ని పాత పైపులను, పెంకులను ఉపయోగించి ఒక చిన్న కాలువను నిర్మించారు. ఆ రోజు రాత్రే మళ్ళీ భారీ వర్షం కురిసింది. తెల్లారి ఉదయం లేచి చూస్తే, వారి శ్రమకు తగ్గ ఫలితం కనిపించింది. గుంట వర్షపు నీటితో నిండి, ఉంది. ఈ విషయం క్రమంగా ఊరంతా పాకింది. శుభోద్ ఆలోచనను విని గ్రామస్తులు ఆశ్చర్య పోయారు. ప్రతి ఇంట్లోనూ గుంటలు తవ్వి, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం మొదలుపెట్టారు. కొద్ది కాలంలోనే రామాపురం నీటి సమస్య నుంచి పూర్తిగా బయటపడింది. ఎండిన పొలాలు పచ్చ బడ్డాయి, రైతుల ముఖాల్లో చిరునవ్వులు వికసిం చాయి. శుభోద్ చిన్న ఆలోచన రామపురం ప్రజల జీవితాలలో కొత్త వెలుగు నింపింది.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని బి.వై. నగర్‌లో కొలువుదీరిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆది శ్రీనివాస్‌కు ఆలయ నిర్వాహకులు, భక్తులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.



మెట్‌పల్లి భక్త హనుమాన్ ఆలయం కమిటీ అధ్యక్షులుగా బొమ్మిల శంకర్..



డి సుధాకర్, ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లామెట్‌పల్లి పట్టణానికి చెందిన బీడీ కాలనీ మహాలక్ష్మి నగర్‌లో గల భక్త హనుమాన్ ఆలయంలో బుధవారం నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షులుగా బొమ్మిల శంకర్ ఉప అధ్యక్షులు గా తూముల లింగమూర్తి కార్యదర్శిగా బండారి జగన్ సహాయ కార్యదర్శిగా సిరిపురం ఓం ప్రకాష్ కోశాధికారి గా రాంపెల్లి రాజేంద్రప్రసాద్‌ని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ ముఖ్య సలహాదారులు గా పాంపట్టీ ఆనంద్ మరియు సలహాదారులు గా గంగోని సురేష్ గంగోని లక్ష్మీనారాయణ బోధుకం శంకర్ రాపర్తి కిరణ్ అల్లాడి ప్రణయ్ కుమార్ రవి గౌడ్ రంగు సంపత్ గౌడ్ మరియు కర్ణావతుల బాబు గారిని నియమించడం జరిగింది ఆలయ అభివృద్ధికి మనమందరం సమిష్టిగా కృషి చేయాలని బొమ్మిల శంకర్ తెలిపారు.

శ్రీ భీమేశ్వరస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న సిద్ధిపేట జిల్లా ట్రెజరీ అధికారి చంద్రునాయక్..



శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని సిద్దిపేట జిల్లా ట్రెజరీ అధికారి చంద్రు నాయక్ కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ మండపంలో అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు.భీమేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం సిద్దిపేట జిల్లా ట్రెజరీ అధికారి చంద్రు నాయక్ లలిత దంపతులు మాట్లాడుతూ కుటుంబ సమేతంగా ఈ కార్తీక మాసంలో శివుని దర్శనం పొందడం ఆనందంగా ఉందని రాజన్న ఆలయంలో చేసిన విధంగానే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు వీరి వెంట మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మధు మహేష్ వున్నారు.

విద్యా ప్రాధాన్యతపై భారీ బహిరంగ సభకు సన్నాహాలు..



డి సుధాకర్, ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి బుధవారం నవంబర్ 30న బిస్మిల్లా మసీదు ప్రాంగణంలో సభ.. మదర్సా సదర్ అబ్దుల్ జావిద్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ నేటి సమాజంలో విద్య యొక్క ఆవశ్యకత అనే అంశంపై ఈ నెల 30వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు..

మెట్‌పల్లి పట్టణంలోని బిస్మిల్లా మసీదుహొహొమదర్సా అరబియా తజ్వీదుల్ ఖురాన్ ప్రాంగణంలో ఆదివారం మగ్రిబ్ నమాజ్ అనంతరం ఈ సభ జరగనుంది ఈ సభకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఇస్లామిక్ పండితులు హజ్రత్ మౌలానా పి ఎంహొహొముజమ్మిల్ సాహెబ్ వలాజాహీ రషాదీ నక్ష్‌బందీ ముఖ్య వక్తగా హాజరుకానున్నారు ఆయన మెట్‌పల్లి పట్టణానికి తొలిసారిగా విచ్చేసి విద్య ప్రాముఖ్యతపై ప్రసంగించనున్నారు ఈ నేపథ్యంలో మదర్సా సదర్ అబ్దుల్ జావిద్ ఆధ్వర్యంలో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సదర్ అఖ్తర్ జానీహొహొఅడ్వకేట్ అబ్దుల్ హఫీజ్‌హొహొమీర్జా అజీజ్ ఉల్లా బేగ్‌హొహొకాలిం జానీ తదితర ప్రముఖులుహొహొఉలమాలుహొహొహఫీజ్‌లు పాల్గొన్నారు.

మంథని ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు..





టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పాల్గొని నూతన భవనాన్ని బుధవారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు,మాట్లాడుతూ

తన తండ్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయ శ్రీపాదరావు, ఆరోజుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రెండో సంగీత కళాశాలను మంథనిలో ప్రారంభించిన సంగీత, నృత్య విద్యా కార్యక్రమాలు నేడు మరింత అభివృద్ధి చెందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాలను వెలికితీయడంలో సంగీతం, నృత్యం ఎంతో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

విద్యతో పాటు కళలు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. మంథని ప్రాంతానికి చెందిన చిన్నారులు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తమ కళా ప్రదర్శనలతో ప్రతిభను చాటుకోవడం ఎంతో ఆనందంగా, గర్వకారణంగా ఉందని తెలిపారు. మంథని ప్రాంతం కళలు, సాహిత్యం, సంస్కృతికి నిలయంగా, సరస్వతి నిలయంగా ప్రసిద్ధి చెందాలని ఆకాంక్షించారు. సంగీతం, నృత్య రంగాల్లో పిల్లలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, వారి ప్రతిభకు తగిన ప్రోత్సాహం అందించాలని అన్నారు. అలాగే సరస్వతి, నటరాజుల ఆశీస్సులు చిన్నారులందరిపై ఉండాలని, వారు కళారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి మంథని ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంగీత కళాశాల అధ్యాపక బృందం మరియు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు,మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉప్పట్ల సంతోషిని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ బొబ్బిలి శ్రీధర్, రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తులసి రామ్ గౌడ్, ఎలక్ట్రిసిటీ బోర్డు నెంబర్ కాచే శశిభూషణ్, ఆర్ డి ఏ నెంబర్ మంథని సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అజీమ్ ఖాన్, అంకుష్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

లవ్ జిహాద్‌కి వ్యతిరేకంగా కలెక్టర్కు వినతి..

ఎస్వీ రమణ ప్రత్యక్ష సాక్షి జగిత్యాల



జగిత్యాల జిల్లా కేంద్రంలోని విశ్వకర్మ కుల ఆడబిడ్డను ఓ ప్రైవేట్ స్కూల్లో 10 వ తరగతి చదువుతున్నప్పటినుండి అందులో పని చేసే ముస్లిం ఉపాధ్యాయుడు ఆమెను మాయమాటలు చెప్పి లొంగదీసుకుని నానా విధాలుగా ప్రలోభ పెట్టి ఆమెను ఐదు సంవత్సరాల క్రితమే తల్లిదండ్రులు అనుమతి లేకుండా దొంగచాటుగా మత మార్పిడి చేయించుకుని గత పది రోజుల క్రితం పెళ్లి చేసుకున్నాడు ఒక ఉపాధ్యాయ వృత్తి చేస్తున్న ముస్లిం వ్యక్తం తన కన్నా 20 సంవత్సరాలు వయస్సు తేడా ఉన్న ఒక విద్యార్థిని దొంగ చాటుగా పెళ్లి చేసుకోకొనుటను నిరసిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రైవేటు స్కూల్లో యజమాన్యాలకు తగు సూచనలు చేయాలని ఈరోజు స్వర్ణకార సంఘం తరఫున కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం మరియు కార్యవర్గం జిల్లా విశ్వరూపం సంఘం రజిత రత్న భరణ వర్తక సంక్షేమ సంఘం మరియు సంఘ సభ్యులందరూ స్వచ్ఛందంగా దుకాణాలు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు.

ఘనంగా ఏఎమ్మార్ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు

ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా విజేతలకు బహుమతుల ప్రదానం



మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఓసిపి బ్లాక్ - 1 బొగ్గు వెలికితీత పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ కంపెనీ ఆవరణంలో బుధవారం 9 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏఎమ్మార్ ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంపెనీ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేఫ్టీ, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, పనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కేవిస్ఎన్ మూర్తి మాట్లాడుతూ, ఉద్యోగులు, కార్మికులు విధులు నిర్వహించే సమయంలో సేఫ్టీ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సభను ఉద్దేశించి ఈ కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కేవిస్ఎన్ మూర్తి, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు, కంపెనీ ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి..

రైతుల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి..



బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుంది. రైతులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు!

దీక్షా దివస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి..

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

ఈ నెల 29న కరీంనగర్ అలుగునూర్‌లో నిర్వహించే దీక్షా దివస్ బహిరంగ సభను పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, పిలుపునిచ్చారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహలో దీక్షా దివస్ బహిరంగ సభ వాల్ పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో జరిగే సభ నేటి యువతకు చరిత్ర తెలిసేలా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ దీక్షా దివస్ బహిరంగ సభకు నియోజకవర్గంలోని పార్టీశ్రేణులు, అభిమానులు,ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు బెలగొండ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, మాజీ వార్డ్ నెంబర్ అడిచల.సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు పోలు కనకరాజ్,బోనాల రాజేశం, బండారి శ్రీకాంత్, ఉప్పాల తిరుపతి, మైనార్టీ నాయకులు ఆసిఫ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

రజితోత్సవ అయ్యప్ప మాల ధరించిన కొల్లూరి యోగానంద్

మాల వేసుకో మాల మహిమ తెలుసుకో..

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట





వరంగల్ నగర ములుగు రోడ్ లో గల హరిహర క్షేత్రంలో ఈరోజు వందలాది మందికి మాలలు ధరించారు గురు స్వామి పద్మనాభ శాస్త్రి గురుస్వామి చేతులమీదుగా రజితోత్సవ అయ్యప్ప మాల ధరించిన కొల్లూరి యోగానంద్ గురు స్వామి అనంతరం వారు మాట్లాడుతూ నేను గత 25 సంవత్సరాలు గా అయ్యప్ప మాల ధరిస్తూ ఉన్నాను అయ్యప్ప మాల ధరించిన స్వామి అయ్యప్ప దగ్గర నేర్చుకోవలసినవి చాలా ఉన్నవి. మాల వేసుకో మాల మహిమ తెలుసుకో అనారోగ్యంతో ఉన్నవారు ఆరోగ్యవంతులుగా మార్చే అయ్యప్ప మాల (ఆరోగ్యమే మహాభాగ్యం)మండల దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాములు సంవత్సరం పొడవున పూజలు స్వామికి సమర్పించినట్లే అందుకే 41 రోజు మాలలో నిష్ఠతో భక్తిశ్రద్ధలతో ఉన్నవారికి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలు కలుగుతాయని వారు తెలిపారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com